ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 21.06.2024 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఈరోజు దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో ప్రధాన కార్యక్రమం జరుగుతోంది.
2. వాణిజ్య బొగ్గు బ్లాకుల వేలం 10వ రౌండ్‌ను ప్రభుత్వం ఈ రోజు ప్రారంభిస్తుంది.
3. బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనా ఈరోజు నుంచి రెండు రోజులపాటు భారత్ లో పర్యటిస్తారు.
4. టీ20 క్రికెట్ ప్రపంచ కప్‌లో భాగంగా బార్బడోస్‌లో జరిగిన సూపర్ 8 మ్యాచ్ లో ఆఫ్ఘనిస్తాన్ పై 47 పరుగుల తేడాతో భారత్ విజయం సాధించింది.

----------------------------

**PM -YOGA DAY**

10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఈరోజు దేశవ్యాప్తంగా జరుపుకుంటున్నారు. జమ్మూ కాశ్మీర్‌లోని శ్రీనగర్‌లో గల షేర్-ఎ-కశ్మీర్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్ లో ప్రధాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వం వహించారు. ఈ ప్రత్యేక

సందర్భాన్ని పురస్కరించుకుని శ్రీనగర్‌లోని దాల్ సరస్సు ఒడ్డున వివిధ రంగాలకు చెందిన 7 వేల మందికి పైగా ప్రజలు – ప్రధానమంత్రిని కలుసుకుంటారు. జమ్ము కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా, కేంద్ర మంత్రి ప్రతాప్ రావు గణపత్రావ్ జాదవ్ తో సహా ఇతర ప్రముఖులు కూడా ప్రధానమంత్రి నేతృత్వంలో జరిగే ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రపంచవ్యాప్తంగానూ, విదేశాలలో ఉన్న రాయబార కార్యాలయాలు, భారతీయ మిషన్లు కూడా ఈ వేడుకల్లో పాల్గొంటాయి., "స్వీయ మరియు సమాజం కోసం యోగా", అనేది ఈ సంవత్సరపు ఇతి వృత్తం. యోగా సాధన ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి - వేలాది మందిని ఒకచోట చేర్చడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఈ సందర్భంగా ప్రధానమంత్రి ప్రపంచవ్యాప్తంగా యోగా చేసిన ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. యోగా చేయడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. ప్రపంచవ్యాప్తంగా యోగా చేసే వారి సంఖ్య నిరంతరం పెరుగుతోందని, యోగా సానుకూల శక్తిని ఇస్తుందని మోదీ అన్నారు. 2015లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని గుర్తించాలనే భారతదేశ ప్రతిపాదనకు 177 దేశాలు మద్దతు ఇచ్చాయని మోదీ గుర్తు చేశారు. యోగా ప్రయోజనాలను వీలైనంత ఎక్కువ మందికి అందించేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గ్రామీణ ప్రాంతాల్లో అట్టడుగు స్థాయి నుంచి యోగా వ్యాప్తిని ప్రోత్సహిస్తున్నారు. 2015లో అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రారంభమైనప్పటి నుంచి ఢిల్లీ, చండీగఢ్, డెహ్రాడూన్, రాంచీ, లక్నో, మైసూరు ఐక్యరాజ్యసమితిలోని కర్తవ్య పథ్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా వివిధ ప్రముఖ ప్రదేశాలలో యోగా కార్యక్రమాలను నిర్వహించడంలో ప్రధానమంత్రి కీలక పాత్ర పోషించారు.

NSD

---------------------------

**GUJARAT- YOGA DAY**

గుజరాత్ రాష్ట్రం, బనస్కాంత జిల్లా, ఇండో-పాక్ సరిహద్దు సమీపంలోని నాడా బెట్‌లో ప్రపంచ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్ర స్థాయి కార్యక్రమం జరుగుతోంది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, రాష్ట్ర యువజన, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల శాఖ మంత్రి హర్ష సంఘవి పాల్గొంటున్నారు. కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా - అహ్మదాబాద్‌లో జరిగే ప్రపంచ యోగా దినోత్సవ కార్యక్రమంలో, కేంద్ర జలశక్తి మంత్రి - సిఆర్ పాటిల్ సూరత్‌లో జరిగే యోగా దినోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. 8 మునిసిపాలిటీలు, 32 జిల్లాలు, 251 తాలూకాలు 20 మునిసిపాలిటీలతో సహా రాష్ట్రవ్యాప్తంగా 312 ప్రముఖ ప్రదేశాలలో ప్రపంచ యోగా దినోత్సవ వేడుకలు జరుగుతాయి.

NSD

------------------------

**REV. DELHI-YOGA DAY**

ఈరోజు అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్బంగా ఢిల్లీలో జరిగిన సామూహిక యోగా కార్యక్రమంలో ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డా, సమాచార, ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్, ఆ శాఖ కార్యదర్శి సంజయ్ జాజు, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు, కేంద్ర మంత్రులు - ప్రహ్లాద్ జోషి, హెచ్‌డి కుమారస్వామి, బి.ఎల్. వర్మ ఢిల్లీలోని వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన యోగా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

NSD

--------------------

**IYD- Kishan Reddy:**

యోగ సాధనతో అన్ని విజయాలూ సాధించవచ్చని కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి G కిషన్ రెడ్డి అన్నారు పదో అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా యోగా సంస్థల ఐక్య కార్యాచరణ సమితి అధ్వర్యంలో హైదరాబాద్ నిజాం కళాశాల గ్రౌండ్స్ లో ఎర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబే తో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, యోగ సాధనను నిత్యం చేయటం వల్ల వైద్యుని అవసరం రాదనీ సంపూర్ణ అరోగ్యం లభించటంతో పాటూ అన్ని అంశాలాలో మెరుగైన ఫలితాలను సాధించి విజయాలను పొందవచ్చని పేర్కొన్నారు. అంతకుముందు సహాయ మంత్రి మాట్లాడుతూ, యోగను జీవన శైలిలో భాగం చేసుకోవాలని సూచించారు.

MSL

---------------------------

**COAL BLOCK AUCTION**

వాణిజ్య బొగ్గు బ్లాకుల వేలం 10వ రౌండ్‌ను ప్రభుత్వం ఈ రోజు ప్రారంభిస్తుంది. హైదరాబాద్‌లో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి కిషన్‌రెడ్డి వేలాన్ని ప్రారంభిస్తారు. ఈ బ్లాకలు వివిధ రాష్ట్రాలు, ప్రాంతాలలో ఉన్నాయని, ఇవి ప్రాంతీయ ఆర్థిక అభివృద్ధికి, ఉపాధి కల్పనకు తోడ్పడతాయని - బొగ్గు మంత్రిత్వ శాఖ ఒక

ప్రకటనలో పేర్కొంది. వేలం వేసే బొగ్గు గనులు - బీహార్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, తెలంగాణ, పశ్చిమ బెంగాల్‌లో ఉన్నాయి. ఒడిశాలో 16 గనులు, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌లలో 15 బొగ్గు గనులు వేలం వేస్తారు. వాణిజ్య బొగ్గు బ్లాకుల వేలాన్ని 2020లో ప్రధానమంత్రి ప్రారంభించారు. అప్పటి నుండి, మంత్రిత్వ శాఖ గత తొమ్మిది రౌండ్లలో 107 బొగ్గు బ్లాకులను విజయవంతంగా వేలం వేసింది. ఇప్పటి వరకు దేశంలో 11 వాణిజ్య బొగ్గు బ్లాకులను ప్రారంభించారు.

**NSD**

--------------------------

**TELANGANA-COAL MINISTER**

హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయంలో కేంద్ర బొగ్గు గనుల మంత్రి కిషన్‌రెడ్డికి తెలంగాణ బీజేపీ మద్దతుదారులు ఘన స్వాగతం పలికారు. కేంద్ర బొగ్గు శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత కిషన్ రెడ్డి తొలిసారిగా ప్రత్యేక విమానంలో నగరానికి వచ్చారు. ఈ సందర్భంగా “సెల్యూట్ తెలంగాణ” పేరుతో బేగంపేట విమానాశ్రయం నుంచి తెలంగాణ బీజేపీ రాష్ట్ర కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కిషన్‌రెడ్డితో పాటు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి - బండి సంజయ్ కుమార్, కొత్తగా ఎన్నికైన ఇతర ఎంపీలు కూడా ఉన్నారు.

**NSD**

----------------------------

**BANGLADESH PM VISIT**

బంగ్లాదేశ్ ప్రధానమంత్రి షేక్ హసీనా ఈరోజు నుంచి రెండు రోజులపాటు భారత్ లో పర్యటిస్తారు. షేక్ హసీనా ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో ద్వైపాక్షిక చర్చలు జరపుతారు. అలాగే రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖర్‌లను కలుసుకుంటారు. విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్‌తో కూడా సమావేశం అవుతారు. భారత్ లో కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇది మొదటి ద్వైపాక్షిక దేశ పర్యటన. ఈ నెల ప్రారంభంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి మండలి ప్రమాణస్వీకారోత్సవానికి హాజరైన అంతర్జాతీయ నేతలలో షేక్ హసీనా కూడా ఉన్నారు.

**NSD**

-------------------------

**T-20 WORLD CUP**

టీ20 క్రికెట్ ప్రపంచ కప్‌లో భాగంగా బార్బడోస్‌లోని బ్రిడ్జ్ టౌన్‌లోని కెన్సింగ్టన్ ఓవల్‌లో జరిగిన సూపర్ ఎయిట్ రౌండ్‌లో భారత్ 47 పరుగుల తేడాతో ఆఫ్ఘనిస్తాన్‌ను ఓడించింది. భారత్ నిర్దేశించిన 182 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన అఫ్గానిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 134 పరుగులకు ఆలౌటైంది. అఫ్గానిస్థాన్‌లో అజ్మతుల్లా 26 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. జస్ప్రీత్ బుమ్రా 3 వికెట్లు తీశాడు. అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 181 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్ 28 బంతుల్లో 53 పరుగులు చేసి భారత్ తరఫున అత్యధిక స్కోరర్‌గా నిలిచాడు. అఫ్గానిస్థాన్ తరఫున రషీద్ ఖాన్ 3 వికెట్లు తీశాడు. సూర్యకుమార్ యాదవ్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు.

NSD

------------------------

**CHENAB BRIDGE**

జమ్మూ కాశ్మీర్‌లోని ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన చీనాబ్ రైల్వే బ్రిడ్జి పై - భారతీయ రైల్వే - ఎనిమిది కోచ్‌ల MEMU రైలు ట్రయల్ రన్ ను నిన్న విజయవంతంగా నిర్వహించింది. కాశ్మీర్‌లోని రియాసి నుండి బారాముల్లా మార్గంలో రైలు సేవల ప్రారంభానికి ఇది మార్గం సుగమం చేస్తుంది.

NSD

-----------------------

**SHUKLA MP-I**
**21.06.2024**
**REV. PM -YOGA DAY**

The 10th International Day of Yoga is being celebrated across the country today. The main function was held at Sher-i-Kashmir International Conference Centre (SKICC) in Srinagar, Jammu and Kashmir. Prime Minister Narendra Modi led the celebrations from Srinagar. J&K Lieutenant Governor Manoj Sinha, Union Minister Prataprao Ganpatrao Jadhav and many other dignitaries joined the programme led by the Prime Minister. Globally, Embassies and Indian Missions abroad will join the celebrations, reflecting yoga's widespread influence.

This year's theme, "Yoga for Self and Society," emphasizes yoga's vital role in fostering both individual well-being and societal harmony.

The event aims to bring together thousands of participants carrying message to promote global health and wellness through the practice of yoga. On the occasion, Prime Minister addressed the gathering and participate in the Common Yoga Protocol session, highlighting Yoga's significance in nurturing physical, mental, and spiritual growth.

Speaking on the occasion, Prime Minister extended his greetings to the

people world-wide who performed yoga as part of the celebration. He further emphasised over benefits of performing yoga.

Mr Modi also said that the number of people performing yoga is continuously increasing throughout the world. He said that people have devoted themselves to yoga as it gives positive energy. Mr Modi further recalled the time when International Day of Yoga got recognition in 2015, when 177 countries had backed India's proposal to mark the day. Mr Modi also mentioned the Traditional Medicine and Yoga Center started in Turkmenistan.

To maximize the inclusiveness of Yoga benefits, Prime Minister Narendra Modi has also written a letter to all Gram Pradhans, encouraging grassroots participation and the spread of yoga in rural areas.

**Various Sources/0814**

**SHUKLA MP-I**

**21.06.2024**

**REV. DELHI-YOGA DAY**

As the world celebrates International Day of Yoga today, Ministers and officials across Delhi have performed yoga to emphasise the importance of wellness and mindfulness. **Minister of Health JP Nadda participated in a mass yoga demonstration at Yamuna Sports Complex. Information and Broadcasting Minister Ashwini Vaishnaw along with I&B secretary Sanjay Jaju perfomed Yoga at Lodhi Garden.**

**Union Minister of Parliamentary Affairs Kiren Rijiju also led the celebrations for the International Day of Yoga at Millennium Park in New Delhi.** Union Ministers Prahlad Joshi, HD Kumaraswamy, and B.L. Verma practiced yoga at separate locations across the national capital. Army Chief Designate Lt General Upendra Dwivedi and Indian Navy Chief Admiral Dinesh K Tripathi also performed Yoga this morning.

**<><>PALLAVI/0711 HRS**

**SHUKLA MP-II**

**21.06.2024**

**T-20 WORLD CUP**

In T20 Cricket World Cup, India defeated Afghanistan by 47 runs at the Kensington Oval in Bridgetown, Barbados in the Super Eight round. Chasing a target of 182 runs set by India, Afghanistan were all out for 134 in the stipulated 20 overs. For Afghanistan, Azmatullah Omarzai was the top scorer with 26 runs. Jasprit Bumrah scalped 3 wickets.

Earlier, the Men in Blue won the toss and elected to bat. Team India made 181 for eight in the stipulated 20 overs. Suryakumar Yadav was the highest scorer for India with a quick fire of 53 runs off 28 balls. For Afghanistan Rashid Khan took 3 wickets. Suryakumar Yadav was declared Player of the Match.

There are two matches slated for today in the Super Eight round. Australia will take on Bangladesh at Sir Vivian Richards Stadium, North Sound, Antigua at 6 am IST. In the second match, England will face South Africa at Daren Sammy National Cricket Stadium, Gros Islet, St Lucia. The match will start at 8 pm IST.<>

**CB/NET/0340**

**SHUKLA::AASHISH MP-I 21.06.2024**

**GUJARAT- YOGA DAY**

In Gujarat, the state level programme to celebrate World Yoga Day is being held at Nada Bet, near Indo-Pak border in Banaskantha district. Chief Minister Bhupendra Patel, Minister of State for Youth, Sports and Cultural Activities Harsh Sanghavi will participate in the event. Around 10,000 people likely to attend celebrations at Nada Bet. Union Home and Cooperation Minister Amit Shah will take part in the World Yoga day event at Ahmedabad and Union Jal Shakti Minister CR Patil will participate in a Yoga Day event at Surat.

The World Yoga Day celebrations will be held at 312 prominent locations across the state including 8 municipalities, 32 districts, 251 talukas, and 20 municipalities. Gujarat Postal Circle will have a unique celebrations of Yoga Day titled Yoga at Tropic of cancer. Under the initiatives, Yoga programmes will be organized in districts situated along the Tropic of Cancer.

**APARNA KHUNT/AHMEDABAD/MAIL/0436**

**SHUKLA MP-I 21.06.2024**

**COAL BLOCK AUCTION**

The government will launch the 10th round of the commercial coal block auction today. In this round, 60 blocks will be offered. Union Minister of Coal and Mines G Kishan Reddy will launch the auctions in Hyderabad.

In a statement, Coal Ministry said that these blocks are strategically located across different states and regions and these will support regional economic development and help in employment generation. The upcoming coal mines are located in Bihar, Chhattisgarh, Jharkhand, Madhya Pradesh, Maharashtra, Odisha, Telangana and West Bengal. 16 mines will be offered in Odisha, followed by Chattisgarh and Madhya Pradesh wherein 15 coal mines will be auctioned.

Commercial coal block auction was launched by the Prime Minister in 2020. Since then, the Ministry has successfully auctioned 107 coal blocks during the last nine rounds. So far, 11 commercial coal blocks have been operationalized in the country.

**CB/Bhupendra/0445**

**SHUKLA::AASHISH MP-I 21.06.2024**

**TELANGANA-COAL MINISTER**

Union Coal Minister G Kishan Reddy has been given a rousing reception at Begumpet airport in Hyderabad last evening by the supporters of Telangana BJP. Kishan Reddy came to the city in a special flight for the first time after assuming charge as Union Minister of Coal. A rally was taken out from Begumpet airport to Telangana BJP State office in the name of "Salute Telangana". Holding flags, the supporters took part in the rally enthusiastically. Standing in a van, Kishan Reddy along with Minister of State for home Bandi Sanjay Kumar and other newly elected MPs waved to the supporters, who raised slogans in support of the party and ministers. They have been honoured at the Party office on the occasion.

**M.S LAKSHMI/HYDERABAD/MAIL/0515**

**SHUKLA MP-I**

**21.06.2024**

**BANGLADESH PM VISIT**

Bangladesh Prime Minister Sheikh Hasina will be on a two-day visit to India beginning today. Apart from holding bilateral consultations with Prime Minister Narendra Modi, she is scheduled to call on President

Droupadi Murmu and Vice President  Jagdeep Dhankhar. Bangladesh Prime Minister will also have a meeting with External Affairs Minister S Jaishankar. This will be the first incoming bilateral State visit after the formation of the new government in India. Sheikh Hasina was among the international leaders who attended the swearing-in ceremony of Prime Minister Modi and the Union Council of Ministers earlier this month.

**CB/DIWAKER/0540**

**SHUKLA MP-I**

**21.06.2024**

**CHENAB BRIDGE**

Indian Railways successfully conducted a trial run of a eight-coach MEMU train on the world's highest railway bridge -- Chenab Bridge -- in Jammu and Kashmir yesterday. The move will pave the way for the start of rail service on the route from Reasi to Baramulla in Kashmir. In a statement, Railway Ministry said, the trial run was conducted on a 46-km-long electrified line section between Sangaldan in Ramban district and Reasi at a speed of 40 kmph. It was the first ever full train that crossed over the iconic bridge between Dugga and Bakkal stations across the Chenab river, which is the world's highest arch railway bridge. The Udhampur-Srinagar-Baramulla Rail Link project, including the 48.1-km-long Banihal-Sangaldan section, was inaugurated by Prime Minister Narendra Modi on 20th of February this year.

**Various Sources/0545**